# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# బావి వద్ద నున్న స్త్రీ

వ్రాసిన వారు: Edward Hughes
అనువాదము చేసినవారు: Paul Prabhakar P.
వివరించిన వారు: Lazarus
దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

కథ 47 నుండ 60

www.M1914.org

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

**తెలుగు** Telugu

యేసు మరియు ఆయన శిష్యులు సమరయ ప్రాంతముగుండా ప్రయాణము చేయుచూ, సుఖార అను ఒక ఊరికి వచ్చారు.



1

అక్కడ ఉన్న బావిలోని నీటిని చేదుకొనుటకు ప్రజలు అక్కడికి వచ్చేవారు. ఆ బావిని ఇశ్రాయేలీయుల పితరుడైన యాకోబు త్రవ్వించాడు.



2

మధ్యాహ్న సమయంలో ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నప్పుడు యేసు ఆ బావివద్ద అలిసిపోయి కూర్చున్నాడు. ఆయన శిష్యులు భోజనమును కొనుటకు ఊరిలోకి వెళ్ళారు.



3

ఆ సమయములో నీటిని చేదుకొనుటకు ఒక స్త్రీ ఆ బావి వద్దకు వచ్చింది. నాకు దాహమునకు నీళ్లను ఇవ్వమని యేసు ఆమెను అడిగాడు.



4

అందుకా స్త్రీ ఆశ్చర్యపడి యేసుతో "యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకిమ్మని ఎలా అడుగుచున్నావు?" అన్నది. ఎందుకంటే యూదులు సమరయులతో సాంగత్యము చేసేవారు కాదు.



5

అప్పుడు యేసు చెప్పిన మాటలకు ఆమె మరింత ఆశ్చర్యపడింది. యేసు ఆమెతో "నీనెవరో నీకు తెలిసిఉంటే జీవజలములను ఇవ్వమని నీవు నన్ను అడిగేఉండేదానివి" అని అన్నాడు.



6



అప్పుడు ఆమె యేసుతో "అయ్యా, ఈ బావి చాలా లోతైనది, చేదికొనుటకు నీకేమియు లేదే; ఆ జీవజలము నీకు ఎలా దొరుకుతుంది? ఈ బావి నీళ్లుత్రాగి మాకిచ్చిన యాకోబు కంటే నీవు గొప్పవాడవా?" అని అడిగింది.

7

"ఈ నీళ్లను త్రాగువాడు మరలా దప్పిగొంటాడు, కాని నేనిచ్చు నీళ్లు త్రాగు వాడెప్పుడునూ దప్పిగొనడు; నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉంటాయి" అని యేసు ఆమెతో చెప్పాడు.



8

నీవు వెళ్ళి నీ భర్తను తీసుకొనిరమ్మని యేసు ఆమెతో చెప్పాడు. నాకు భర్త లేడని ఆమె యేసుకు చెప్పింది. అప్పుడు యేసు ఆ స్త్రీతో "నీకు అయిదుగురు భర్తలు ఉన్నారు, ఇప్పుడు ఉన్నవాడు కూడా నీ భర్త కాడు" అని చెప్పాడు.



9

అప్పుడు ఆమె యేసును ఒక ప్రవక్తగా గుర్తించి దేవుని ఆరాధించవలసిన స్థలము యెరూషలేమా లేక సమరయుల పర్వతముల మీదనా అని ఆయనను అడిగింది.



10

అందుకు యేసు ఆమెతో "దేవుని యదార్ధముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపవలెను" అనే సంగతిని చెప్పాడు.



11

"మెస్సీయ వస్తాడని నాకు తెలుసు, ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తాన్ని తెలియజేస్తాడు" అని ఆమె యేసుతో చెప్పగా నీతో మాటలాడుచున్న నేనే ఆయనని ఆమెతో చెప్పాడు.



12

ఈలోగా ఆయన శిష్యులు తిరిగివచ్చారు. ఆమె తన కుండను బావివద్దనే విడిచిపెట్టి ఊరిలోనికి వెళ్ళింది.



13

ఆ స్త్రీ తన ఊరి ప్రజలతో "నేను చేసినవాటన్నిటిని నాతో చెప్పిన మనుష్యుని చూడండి" "ఈయన క్రీస్తుకాడా?" అని వారితో చెప్పింది.



14

ఈలోగా భోజనము చేయమని ఆయన శిష్యులు యేసుని వేడుకొన్నారు.



15

కాని యేసు వారితో "నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది" అని వారితో చెప్పాడు. ఆయన పని ప్రజలను దేవుని వద్దకు తీసుకురావడమే.



16

సాక్ష్యమిచ్చిన ఆ స్త్రీ మాటను బట్టి సమరయులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచారు. తమతో ఉండమని బలవంతము చేయగా ఆయన వారితో రెండు దినములు ఉన్నాడు.



17

ఇంకను అనేకమంది ఆయనయందు విశ్వాసముంచి ఆ స్త్రీతో– "నీవు చెప్పిన మాటను బట్టికాక మామట్టుకు మేము విని, యీయన నిజముగా లోకరక్షకుడని తెలిసికొని నమ్ముచున్నాము" అని అన్నారు.



18

బావి వద్ద నున్న స్త్రీ

ఈ కథను మనము బైబిలులో

యోహాను **4**వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్నున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!